క్లుప్తంగా

కాలువ గట్టుపై మెట్లు నిర్మాణం



మెట్లు నిర్మాణానికి శంకుస్థాపనలు చేస్తున్న ఎంపీపీ గోపి

జలుమూరు: పెద్దదూగాం సమీపంలోని వంశధార కాలువ గట్టుపై మెట్లు నిర్మాణం చేపట్టనుండటంతో పంచాయతీ ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని ఎంపీపీ వాన గోపి అన్నారు. రూ.3 లక్షలతో మెట్లు నిర్మాణానికి ఆదివారం శంకుస్థాన చేసి పనులు పనులు ప్రారంభించారు. బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జి, పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య చొరవతో ఈ మెట్లు నిర్మాణానికి అనుమతులు వచ్చినట్లు సర్పంచ్ తర్ర మాధవి సంతోషం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు తర్ర భాస్కరరావు, తర్ర జీవరత్నం, మూకళ్ల సత్యం , జుత్తు నేతాజీ, దుంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనులు పరిశీలన



రహదారి పనులను గ్రామస్తులతో కలిసి పరిశీలిస్తున్న తులసీవరప్రసదరావు

కొత్తూరు: సురువాడ నుంచి కొత్తూరులోని పీహెచ్ రోడ్డు వరకు మండల పరిషత్ నిధులు రూ.30 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులను వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి, స్థానిక వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు పరిశీలించారు. పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. కుంటిభద్ర రోడ్డు మరమ్మతులకు రూ.5 లక్షల మండల పరిషత్ నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు.

సనాతన ధర్మాన్ని కాడాలి



మాట్లాడుతున్న వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు

సరుబుజ్జిలి: సనాతన హైందవ ధర్మాన్ని కాపాడేందుకు రామ సేవకులంతా కృషి చేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు లోకనాథం ఆనందరావు అన్నారు. వీహెచ్‌పీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ధర్మ జాగరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతీ ఇంటా రామనామస్మరణ, భజనలు జరగాలని కోరారు. వీహెచ్‌పీ జిల్లా కోశాధికారి ధర్మవరపు ఆచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల ధర్మ జాగరణ సమితి ఏర్పాటు చేశారు. మండల ప్రముఖ్‌గా బెండి లక్ష్మీనారాయణ, సహప్రముఖ్ బగ్గు అప్పలరాజు, కమిటీ సభ్యులుగా అల్లు తిరుపతిరావు, సీపాన రవికుమార్, కూన అప్పలనాయుడు నియమించారు.

రహదారుల నిర్మాణం



గంగువాడ రైల్వే గేటు వద్ద రోడ్డు నిర్మాణం చేపడుతున్న దృశ్యం

పాతపట్నం: పాతపట్నం–తెంబూరు రహదారిలో ఉన్న వివిధ గ్రామాల వద్ద ఉన్న రైల్వే గేటుల వద్ద బీటీ రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నారు. గంగువాడ, పెద్దలక్ష్మీపురం, తెంబూరు, బొమ్మిక, గంగువాడ–లాబర మధ్య ఉన్న రైల్వే గేటుల వద్ద బీటీ రోడ్డు నిర్మాణ పనులు ఆదివారం చేపట్టారు. గతంలో రైల్వే గేటుల వల్ల రహదారుల్లో గతుల ఉండేవి, వాహనదారులకు ఇబ్బందులు పడేవారు. గేటుల వద్ద బీటీ రోడ్డులు నిర్మాణం చేపట్టనుండంతో వాహనదారులకు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రక్తదానం.. ప్రాణదానం



రక్తదానం చేస్తున్న యువకులు

బూర్జ: మండలంలోని మదనాపురం గ్రామంలో న్యూశ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు, పాలకొండలో ఉన్న గాయత్రి స్కూల్ ఆఫ్ నర్సింగ్, శ్రీవిజయ మల్టీ స్పెషాలిటీ హాస్పటిల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన 33 మంది యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. గాయత్రి స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసరాతో మహిళల్లో ఆనందం

- సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం సాధ్యం
- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్



ఆసరా రుణమాఫీ చెక్కును మహిళలకు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పేరాడ తిలక్

నరసన్నపేట: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాం, మహిళలను మహారాణులుగా చేశాం, అన్ని కుటుంబాలకు ఆర్థికాభివృద్ధికి ఆసరాగా నిలిచామని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. నియోజకవర్గంలో ఆసరా సంబరాలు ఆదివారంతో ముగిశాయి. నరసన్నపేట పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ ఆరంగి మురళి అధ్యక్షతన ఆసరా ఉత్సవాలు జరిగాయి. ఆసరా రుణ మాఫీ చెక్కును మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మహిళల పేరుతో అమలు చేసిన సంక్షేమ ఫలాలను వివరించారు. తమవంతు సహకారం ఈ ఐదేళ్లు అందించామని, ఇప్పుడు మీ వంతు వచ్చిందని, మీరు పొందిన సంక్షేమ ఫలాలు గుర్తుచేసుకుని వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలన్నారు. ఒక్క ఆసరా పథకంలోనే నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని 5124 సంఘాల్లో గల 57925 మంది సభ్యులకు రూ.137 కోట్ల రుణ మాఫీ చేశామన్నారు. గతంలో ఏ ప్రభుత్వమైనా ఇంత మొత్తం రుణ మాఫీ చేసి మహిళలను ఆదుకుందా అని ప్రశ్నించారు. ఇటువంటి ప్రభుత్వాన్ని దీవించి, మళ్లీ జగనన్నను సీఎంగా చేయాలని కోరారు.

గత, ప్రస్తుత ప్రభుత్వాల పనితీరు గమనించండి..

శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి పేడాడ తిలక్ మాట్లాడుతూ టీడీపీ, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాల పనితీరును గమనించండి. ఎవరు మీకు ఆదుకున్నారో.. అండగా ఉన్నారో.. సంక్షేమ ఫలాలు అందించారో వారికి రానున్న ఎన్నికల్లో ఓటు వేయండని కోరారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు అండగా నిలవాలన్నారు. పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ పేదలకు అండగా ఉన్న పార్టీ ఇది, రాజకీయాలకు అతీతంగా అందిరికీ మంచి చేసిన ప్రభుత్వం ఇది. మళ్లీ ఈ విధంగా అభివృద్ధి సంక్షేమ ఫలాలు కావాలంటే రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండని కోరారు. జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు గుప్త, రాజాపు అప్పన్న, సాయి ప్రసాద్, సదాశివుని కృష్ణ, సాసుపల్లి కృష్ణబాబు, పుట్టా ఆదిలక్ష్మి, యాబాజీ రమేష్, కేశవరాజు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చింతు శ్రీదేవి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పొందర కార్పొరేషన్ చైర్‌పర్సన్ రాజాపు హైమావతి, పీఏసీఎస్ అధ్యక్షుడు పొన్నాన దాలినాయుడు, జేసీఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, పార్టీ నాయకులు బావాజీ నాయుడు, ఏసీ కొండలరావు, ఏపీఎంలు సాయి లక్ష్మి, హేమసుందర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఆసరా సంబరాల సభకు హాజరైన మహిళలు

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



సంక్షేమ పథకాల కరపత్రాలను అంజేస్తున్న తమ్మినేని చిరంజీవినాగ్

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

బూర్జ: సంక్షేమం, అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. కొల్లివలస గ్రామ సచివాలయం పరిధి చీడివలస, గంగంపేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎవరికైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే సాంకేతిక కారణాలు తెలుసుకోవాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, పార్టీ మండట అధ్యక్షుడు, టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు, స్థానిక సర్పంచ్ బూరి శ్రీరామ్మూర్తి, మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మడి రాంబాబు, పార్టీ సీనియర్ నాయకులు బొడ్డేపల్లి నాగరాజు, తొత్తడి సురేష్, మామిడి శ్రీనువాసరావు, వి.గోవిందరావు, నున్నగొప్పల త్రినాథరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి




మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ

కొత్తూరు: రాష్ట్రంలో సంక్షేమ విప్లవాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని స్థానిక పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ సారిపల్లి సతీష్, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు అన్నారు. వీరు కొత్తూరులో ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. గత ఎన్నికల్లో సీఎం జగన్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చారన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం కింద మండలంలోని మహిళ సంఘాల సభ్యులు తీసుకున్న రుణాల మాఫీ కింద రూ.5.97 కోట్లును సీఎం జగన్ విడుదల చేశారన్నారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి కృషి మేరకు కొత్తూరు పంచాయతీకి ఇంటింటికీ తాగునీటి కుళాయిల ఏర్పాటు కోసం రూ.2.20 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. వీటినిలో త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. వైఎస్సార్ చేయూత పథకం కింద 45 ఏళ్లు దాటిన మహిళలకు రూ.18,750 త్వరలో బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు వనుము లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పంకజదాస్, సర్పంచ్‌లు యర్లంకి ధర్మారావు, నాగేంద్ర, బొమ్మాలి నగేష్ పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

ఎల్.ఎన్.పేట: ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి అన్నారు. ఎంపీపీ చాంబర్‌లో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు అందజేసిన ఘనత జగనన్నకు దక్కిందన్నారు. రాజకీయ పార్టీలతో పని లేకుండా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించారన్నారు. పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఎల్.ఎన్.పేట మండలంలో అలికాం–బత్తిలి ప్రధాన రహదారిని రూ.2.04 కోట్లు ఖర్చుతో అభివృద్ధి చేశారన్నారు. మెగా వాటర్ పథకం నుంచి సక్రమంగా తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

1999లో తెలుగుదేశం పార్టీ పాలనలో కొత్తగా మండలం ఏర్పాటు చేసిన అప్పటి నాయకులు పోలీస్ స్టేషన్ లేకుండా వదిలేశారన్నారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి పోలీసు స్టేషన్ ఏర్పాటుకు చొరవ తీసుకున్నారని, ఇందుకు సంబంధించిన ప్రక్రియను అధికారులు చేపట్టారన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, పార్టీ నాయకులు లోచర్ల మల్లేశ్వరావు, ఈగల చిన్నారావు, బలగ గోవిందరావు పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘం అధ్యక్షుడిగా సిమ్మినాయుడు

ఆమదాలవలస: ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎస్.సిమ్మినాయుడు ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆదివారం మున్సిపల్ లక్ష్మీనగర్ హైస్కూల్ ఆవరణలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. సంఘం ప్రధాన కార్యదర్శిగా బొడ్డేపల్లి జనార్దనరావు, గౌరవ అధ్యక్షుడిగా బొడ్డేపల్లి మోహన్‌రావు, కోశాధికారిగా హెచ్.వి.సత్యనారాయణను ఎన్నుకున్నారు. పెన్షనర్లకు రావాల్సిన బకాయి డీఏలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. పెన్షనర్ల సంఘం కార్యవర్గ సభ్యులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు సిమ్మినాయుడు

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

హిరమండలం: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అంతర్జాతీయ కృష్ణ చైతన్య మఠం వ్యవస్థాపక ఆచార్యులు, ప్రచారకులు కృష్ణ కృపామూర్తి పరమపూజ్య భక్తి వికాస స్వామి అన్నారు. మండలంలోని కూర్మ వైదిక గ్రామంలో ఆదివారం హరినామ దీక్ష కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు స్వామివారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా భజనలు, శ్రీకృష్ణ కీర్తనలతో కూర్మ గ్రామం మార్మోగింది. హిరమండలం, ఎల్.ఎన్.పేట, జలుమూరు మండలాల నుంచి వచ్చిన భక్తులకు ఆశ్రమంలో అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

రాణాప్రతాప్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం



హిరమండలం: కవి శ్రేష్ఠ రాణాప్రతాప్‌కు మరో అరుదైన గౌరవం దక్కింది. కొన్నేళ్లుగా యువకవిగా, రచయితగా రాణిస్తున్నారు. వందకుపైగా వచన కవితలు, కథలు, బాలగేయాలు, భక్తిపాటలు, సామాజిక దృక్పథంలో కూడిన రచనలు చేశారు. పుదుచ్చేరికి చెందిన ఇంటర్నేషనల్ ఫిష్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. రాణా ప్రతాప్ స్వస్థలం హిరమండలం మండలం రుగడ గ్రామం. ఇప్పటికే తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సులో పేరు నమోదు చేసుకున్నారు. స్వర్ణకంకణ గ్రహీత, కవి శ్రేష్ఠ, సాహితీ మిత్ర, కలంభూషణ్ వంటి బిరుదలను సొంతం చేసుకున్నారు. ఎన్టీఆర్ సేవారత్నం పురస్కారాన్ని అందుకున్నారు. వీటితోపాటు ఎన్నో జాతీయ పురస్కారాలను సొంతం చేసుకున్నారు. గౌరవ డాక్టరేట్ అందడంపై సాహితీ అభిమానులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు.

ప్రత్యేక పూజలు



గాయత్రీ పూజలు నిర్వహిస్తున్న విద్యార్థులు

హిరమండలం: స్థానిక సత్యసాయి సేవాసమితిలో సమితి కన్వీనర్ ఎ.వెంకటరావు ఆధ్వర్యంలో ఆదివారం బాలవికాస్ విద్యార్థులతో గాయత్రీ తండులార్చన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయత్రీ మంత్రోచ్ఛరణ చేయడం ద్వారా విద్యాబుద్ధులు వస్తాయని, మానసిక ఆందోళన నుంచి విముక్తి పొందవచ్చన్నారు. బాలవికాస్ గురువు చంటి మాస్టర్, ఆధ్యాత్మిక కో ఆర్డినేటర్ కె.గాంధీ, కె.రజిని, శారద ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పాతపట్నం: మండలంలోని ప్రహరాజపాలెంలో ఉన్న డాక్టర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాల (బ్రిడ్జి స్కూల్)లో 2024–25 విద్యా సంవత్సరంలో 5వ తరగతి, ఇంటర్ (ఇంగ్లిష్ మాధ్యమం) మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఈ నెల 23వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఆర్.వి. రత్నతార ఆదివారం తెలిపారు. మార్చి 10వ తేదీ ఉదయం 10 నుంచి 12 గంటల వరకు 5వ తరగతి ప్రవేశ పరీక్ష, మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు ఇంటర్మీడియెట్ ప్రవేశాలకు పరీక్ష ఉంటుందన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందుగా రావాలన్నారు.

జీవామృతంతో చెరకు సాగుకు మేలు



జీవామృతం తయారీపై అవగాహన కల్పిస్తున్న చిరంజీవి

ఆమదాలవలస రూరల్: జీవామృతాన్ని చెరకు పంటకు పిచకారీ చేయడం వల్ల సూక్ష్మపోషకాలు అందించేందుకు దోహదపడతావని ప్రకృతి వ్యవసాయ మండల కో ఆర్డినేటర్ నక్క చిరంజీవి అన్నారు. నిమ్మతొర్లాడలో చెరకు పంటపై జీవామృతం పిచకారీ చేయడం వల్ల కలిగే లాభాల గురించి రైతులకు వివరించారు. చెరకు సాగు చేసే రైతులు తక్కువ ఖర్చుతో జీవామృతం తయారు చేసుకోవచ్చన్నారు.

ప్రగతి బాట





- సుందరంగా ప్రహరాజపాలెం రోడ్డు
- రూ.1.20 కోట్లతో రోడ్డు నిర్మాణం

నేడు ఇటీవల వేసిన బీటీ రోడ్డు



నాడు రాళ్లతో ఉన్న రహదారి

పాతపట్నం: మండల కేంద్రంలోని ప్రహరాజపాలెంలో వైఎస్సార్ జగనన్న కాలనీలో రూ.1.20 కోట్లతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఇటీవల వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇళ్ల స్థలాలు మంజురు చేయడంతో పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని 315 ఇళ్లకు, కొదూరు పంచాయతీ పరిధిలోని లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను రెవెన్యూ సిబ్బంది మంజురుచేశారు. పేదలకు జగనన్న ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో ఎమ్మెల్యే రెడ్డి శాంతి చొరవ తీసుకుని వైఎస్సార్ జగనన్న కాలనీకి తారోడ్డు వేశారు. ప్రభుత్వ మోడల్ స్కూల్, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల, ఇంటర్ బాలుర వసతి గృహం, మినీ స్టేడియానికి రహదారి సౌకర్యం కలిగింది. ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సైన్స్‌తో ఉజ్వల భవిష్యత్



నరసన్నపేట: జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులతో ఫోరం సభ్యులు



జలుమూరు: విజేతలతో ఉపాధ్యాయులు



కొత్తూరు: ప్రశంసాపత్రాలు అందజేస్తున్న హెచ్‌ఎం గోవిందరావు, ఫోరం సభ్యులు



ఎల్.ఎన్.పేట: జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

జలుమూరు: సైన్స్‌తో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంఈఓ బి.మాధవరావు అన్నారు. లింగాలవలస ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఫోరం ఏర్పాటు చేసిన పదో తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు ఆదివారం నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు (తెలుగు మీడియం) పెద్దదూగాం ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.నందిని, టి.మోహిని, ఎస్.లక్ష్మి(పాగోడు), ఇంగ్లిష్ మీడియంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కరవంజ ఉన్నత పాఠశాల విద్యార్థులు వాన ఢిల్లేశ్వరరావు, ఎస్.పవన్ కుమార్, జే.సాయిగిరీష్ (చల్లవానిపేట) సాధించారు. ఈ కార్యక్రమంలో ఫోరం కన్వీనర్ బమ్మిడి శ్రీనివాసరావు, హెచ్‌ఎం ఉంగటి సూర్యనారాయణ, ఉపాధ్యాయుడు జల్లు రమణమూర్తి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భౌతిక శాస్త్రంపై ఆసక్తి పెంచేందుకే..

నరసన్నపేట: సైన్స్‌పై విద్యార్థులు పట్టు సాధిస్తే మంచి మార్కులు పొందగలరని భౌతిక శాస్త్ర టీచర్స్ ఫోరం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ శర్మ అన్నారు. భౌతిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థలకు భౌతికశాస్త్ర మేధోత్సవంలో భాగంగా మండల స్థాయిలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ప్రతిభా పరీక్ష నిర్వహించారు. తెలుగు, ఇంగ్లిష్ మాధ్యమాల్లో మొదటి మూడు స్థానాలు పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సాయి శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ గత నెలలో పాఠశాల స్థాయిలో పోటీ పరీక్ష నిర్వహించి, ఒక్కో పాఠశాల నుంచి ఇద్దరు చొప్పున మండలానికి ఎంపిక చేశామన్నారు. వీరికి మండల స్థాయిలో పోటీ పరీక్ష నిర్వహించి జిల్లాకు ప్రతీ మండలం నుంచి ఆరుగురిని ఎంపిక చేశామని, జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన 20 మందికి నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యవరం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వకులా రత్నమాల, శ్రీనివాసరావు, బి.కేశవరావు, జి.వి.ఆర్.మూర్తి, ఫోరం మండల అధ్యక్షుడు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ

కొత్తూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయిలో పదో తరగతి విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్టును ఆదివారం నిర్వహించారు. కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి 28 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంగ్లిష్ మీడియంలో కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కొమనాపల్లి చందు ప్రథమ స్థానం, నివగాం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన రంజిత ద్వితీయ స్థానం, కొత్తూరు జెడ్పీహెచ్‌స్‌కు చందిన బుయ్యాల నీలవేణి తృతీయ స్థానంలో నిలిచారు. తెలుగు మీడియంలో కొత్తూరు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు కీర్తిక, మాసపాన మహేష్ ప్రథమ, ద్వితీయ స్థానాలు, నివగాం జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన చల్ల ఢిల్లేశ్వరరావు తృతీయ స్థానంలో నిలిచినట్లు ఫోరం సభ్యుడు రామరాజు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను కొత్తూరు జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం గోవిందరావు అందజేశారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయికి పలువురి ఎంపిక

ఎల్.ఎన్.పేట: ఫిజికల్ సైన్స్ ఫోరం నిర్వహించిన మండల స్థాయి మెథోత్సవం–2024 పోటీల్లో పలువురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఎంఈఓలు మణికుమార్, చంద్రమౌళి తెలిపారు. లక్ష్మీనర్సుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన ఈ పోటీల్లో రావిచెంద్రి జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి డి.జాహ్నవి (తెలుగు మీడియం), లక్ష్మీనర్సుపేట నుంచి కె.రాహుల్ (ఇంగ్లిషు మీడియం) ప్రథమ స్థానంలో నిలిచారు. వీరితోపాటు బి.పవిత్ర, పి.శ్రీను ద్వితయ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరికి ఎంఈఓలతోపాటు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు.

తాగునీటి బోరు ఏర్పాటు

బూర్జ: గుత్తావల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం తాగునీటి బోరు ఏర్పాటు చేశారు. పాఠశాలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని స్పీకర్ తమ్మినేని సీతారాం దృష్టికి వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బొడ్డేపల్లి నాగరాజు తీసుకువెళ్లారు. దీనిపై స్పందించి స్పీకర్.. జిల్లా పరిషత్ అధికారులతో మాట్లాడి జెడ్పీ నిధులు నుంచి మంజూరు చేయించారు.